సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 30 | జూన్ | 2024 | పేజీలు : 10




## భద్రకాళి ఆలయ అభివృద్ధికి 30 కోట్లు

ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం

మాస్టర్ ప్లాన్ ప్రకారం పనులు అవసరమైతే పనులు, నిధుల వివరాలతో నివేదిక సిద్ధం చేసి పంపించండి

ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తాం

దేవాదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంత రావు



# హైదరాబాద్‌తో పోటీపడేలా వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం

వరంగల్ నగరాన్ని హైదరాబాద్ సరసన నిలబెడుతా

వరంగల్ నగర అభివృద్ధికి 6115 కోట్ల నిధులు అవసరమని గుర్తించాం

సెప్టెంబర్ 9 నాటికి కాళోజీ కళాక్షేత్రం నిర్మాణం పనులు పూర్తి చేయాలి

త్వరలో వరంగల్ అభివృద్ధిపై జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమావేశం నిర్వహిస్తారు

ప్రభుత్వ శాఖల యూనిఫామ్‌లు తయారు చేసేలా కృషి చేస్తాం

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

అండర్ గ్రౌండ్ డ్రైనేజీపై డీటెయిల్ రిపోర్ట్ తయారు చేయండి

వర్షాలు పడినప్పుడు ఇబ్బందులు లేకుండా చూడండి

ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోండి

హైదరాబాద్‌లో చేపడుతున్న కొత్త పద్ధతులను వరంగల్‌లో ప్రయోగించండి







సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ జిల్లా, జూన్ 29: హైదరాబాద్ తో పోటీ పడేలా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. ఇకపై తాను ప్రత్యేక ఫోకస్ పెడతానని పేర్కొన్నారు. అధికా రులు వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. శనివారం హనుమకొండ కలెక్టరేట్ లో వరంగల్ మహానగర పాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాలపై సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇందులో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహ, మిగతా 2లో..



## టెక్స్ టైల్ ప్రాంతాన్ని ప్రత్యేక జోన్‌గా అభివృద్ధి చేస్తాం

భూములు ఇచ్చిన వారికి ఇందిరమ్మ ఇళ్లు అందించేలా కృషి చేస్తా

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

8లో





8లో

## ప్రజల నమ్మకాన్ని వమ్ము చెయ్యం

సుపరిపాలన అందించి తీరుతాం

అభివృద్ధికి, ప్రజాప్రతినిధులు అధికారులు కలిసికట్టుగా పనిచేయాలి

అడిగినన్ని నిధులు ఇస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

## అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి గరం గరం

వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం

ఇష్టారీతిన అంచనా వ్యయం పెంచడంపై సీఎం ఆగ్రహం

ఎలాంటి అప్రూవల్ లేకుండా 1100 కోట్లున్న అంచనా వ్యయాన్ని 1726 కోట్లకు ఎలా పెంచారని ప్రశ్నించిన సీఎం



6లో

# హైదరాబాద్‌తో పోటీపడేలా

# వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం



అంచనాల విలువ పెంపుపై రిపోర్టు ఇవ్వండి

వరంగల్ మాస్టర్ ప్లాన్

2050 సంవత్సరాల వరకు డిజైన్ చేయండి

మామనూరు ఎయిర్పోర్ట్ నిర్మాణం కోసం భూసేకరణ చేపట్టండి

నిమ్స్ లాగా ఎంజీఎం హాస్పిటల్‌కు ఎన్వోసీలు అందిస్తాం

మహిళా సంఘాలను

మరింత బలోపేతం చేస్తాం





మొదటి పేజీ తరువాయి..

ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ నగర అభివృద్ధిపై ముఖ్యమంత్రి 8 అంశాలపై మూడు గంటల పాటు సమీక్ష నిర్వహించారు. రింగ్ రోడ్డు, నిర్మాణం స్మార్ట్ పనులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, విమానాశ్రయం, కాళోజి కళాక్షేత్రం పనులు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనుల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ అభివృద్ధిపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మొదట రింగ్ రోడ్డు నిర్మాణం పై హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ రెండు ఫేసుల్లో 13 కిలోమీటర్ల వరకు చేపట్టనున్న రింగ్ రోడ్డు నిర్మాణానికి మొదట సత్వరమే భూ సేకరణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆ తర్వాతే నిర్మాణ పనులను చేపట్టాలని సూచించారు. వరంగల్ నుంచి ఇతర జిల్లాలకు రవాణా సౌకర్యం మెరుగు పడేలా జాతీయ రహదారుల కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వరంగల్ లో భారీ వర్షాలు కురిసినప్పుడు కాలనీలు మునుగుతున్నాయని ఇందుకోసం శాశ్వతంగా పరిష్కారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకరం చుట్టాలని, నాలాల ఆక్రమణపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. నాలాల్లో శిల్టును ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. హైదరాబాదులో చేపడుతున్న కొత్త పద్ధతులను వరంగల్లో ప్రయోగించాలని పేర్కొన్నారు. అక్కడ వరదలు వచ్చినప్పుడు ఏం చర్యలు తీసుకుంటున్నారో ఇక్కడ అమలు చేయాలని అధికారులకు సూచించారు. నాలాలపై అక్రమ నిర్మాణాలు ఉంటే వెంటనే తొలగించాలని పేర్కొన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పై డీటెయిల్ రిపోర్ట్ తయారు చేయాలని అధికారుల ఆదేశించారు. వర్షం కురిచినప్పుడు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల అంచనాల వ్యయం ఎందుకు పెరిగిందని అధికారులను ప్రశ్నించారు. ఈపీసీ పద్ధతిన పనులు చేపడుతున్నందున అలా పెంచే వీలు లేదని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు.. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల విలువ అంచనాల పెంపుపై ప్రత్యేక రిపోర్టు తయారుచేయాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ అభివృద్ధికి సమగ్రమైన మాస్టర్ ప్లాన్ 2050 సంవత్సరం వరకు డిజైన్ చేయాలని సూచించారు. సమగ్ర వివరాలతో డిజైన్ రూపొందించాలని ఆదేశించారు. వరంగల్ లో హైదరాబాదులో ఉన్న నిలోఫర్ ఆస్పత్రి లాగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటా మని వెల్లడించారు. మమునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ వెంటనే చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇందుకు అవసరమైన నిధులు కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుందో తెలుసుకోవాలని పేర్కొన్నారు. అలాగే సెప్టెంబర్ 9 నాటికి కాళోజి కళాక్షేత్రం నిర్మాణం పనులు పూర్తి చేయాలని ఇందులో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని తెలిపారు. పనులు పూర్తి చేసి ప్రారంభించ డానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. అత్యవసర సమయంలో ఆపరేషన్లు ఇతర వైద్య సేవలకు నిమ్స్ లో అందిస్తున్నట్లుగా ఎంజీఎం ఆస్పత్రిలో ఎన్ఓసి ఇచ్చే అంశంపై పరిశీల జరుపుతామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎమర్జెన్సీ సమయంలో సర్జరీలు, వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు సిబ్బందికి తగిన పారితోషికం అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. స్వశక్తి మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటు న్నామని వెల్లడించారు. స్కూల్ విద్యార్థుల యూనిఫాంలో సంబంధించిన పెండింగ్ బిల్స్ ఉంటే వెంటనే చెల్లించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. రాబోయే రోజుల్లో అన్ని ప్రభుత్వ శాఖల యూనిఫామ్ లు కుట్టించే బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించే అవకాశం ఉందని ఈ విషయాన్ని చర్చించి నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇందిరా మహాశక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. త్వరలో వరంగల్ అభివృద్ధిపై జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి సమగ్రంగా సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ఇందులో సమగ్ర వివరాలతో ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధికి 6115 కోట్ల నిధులు అవసరమని ప్రాథమికంగా గుర్తించామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అనంతరం స్వశక్తి మహిళలకు 518 కోట్ల 71 లక్షల 20వేల చెక్కును ముఖ్యమంత్రి అందజేశారు. సమావేశంలో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.




# విశ్వసనీయ ఆరోగ్య సంరక్షణ సేవలకై వరంగల్‌లో మెడికవర్ హాస్పిటల్ ఏర్పాటు

భారత దేశంలో అగ్ర గామిగా మల్టీనేషనల్ హాస్పిటల్ మెడికవర్

ప్రస్తుతం 24 మెడికవర్ హాస్పిటల్ గా వరంగల్ లో ఏర్పాటు చేశాం

ప్రతి సంవత్సరం లక్ష లాది మందికి ఖచ్చితమైన వైద్య సేవలు అందిస్తున్నాం

మెడికవర్ హాస్పిటల్స్ ఇండియా చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి. అనిల్ కృష్ణ

ప్రపంచ వ్యాప్తంగా 12 దేశాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న మెడికవర్

అత్యున్నత వైద్య సంరక్షణ అందించడమే లక్ష్యం

మెడికవర్ హాస్పిటల్స్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు డాక్టర్ ఏ. శరత్ రెడ్డి, డాక్టర్ పి. హరికృష్ణ







హనుమకొండ , జూన్ 29, మేజర్ న్యూస్: విశ్వసనీయ ఆరోగ్య సంరక్షణ సేవల కై మెడికవర్ హాస్పిటల్స్ ఇప్పుడు వరంగల్ లో ఏర్పాటు చేసినట్లు మెడికవర్ హాస్పిటల్స్ ఇండియా చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి అనిల్ కృష్ణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ఏ. శరత్ రెడ్డి, డాక్టర్ పి. హరికృష్ణలు అన్నారు. శనివారం వరంగల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెడికవర్ హాస్పిటల్ ను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ యూరప్ లో అతి పెద్ద హెల్త్ కేర్ గ్రూప్‌లలో ఒకటిగాప్రపంచ వ్యాప్తంగా12 దేశాలలో కార్యక్రలాపాలు నిర్వహిస్తూ అత్యంత గౌరవ నీయమైన హెల్త్ కేర్ బ్రాండ్ గా మెడికవర్ హాస్పిటల్ గుర్తింపు పొందడం తో పాటు 24 హాస్పిటల్ గా వరంగల్ వా సుల కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 300 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గా మెడికవర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అత్యాధునిక సాంకేతికతో అత్యున్నత నైపుణ్యం మిళితం చేసి ఇక్కడ అందించే వైద్య సేవలు ఎంతో మందికి నూతన జీవితాన్ని ప్రసాదించాయని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపి, ఎమ్మెల్సీలు, అధికారులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ



గీసుగొండ జూన్ 29 మేజర్ న్యూస్ (సూర్య)గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 16, 17వ డివిజన్ల పరిధిలోని వసంతాపూర్,ధర్మారం గ్రామాలలో ఇటీవలే వివిధ కారణాలతో మృతిచెందిన రాపల్లి సత్యమ్మ,గట్టికొప్పుల ఎల్లమ్మ కుటుంబ సభ్యులను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు పట్టణ కేంద్రంలో లారీ ఢీకొని వ్యక్తి మృతి



తొర్రూరు జూన్ 29 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో వరంగల్ టు ఖమ్మం రహదారిపై తొర్రూరు బస్టాండ్ సమీపంలో రోడ్డు క్రాస్ చేస్తున్న నంగునూరు నాగన్న (62)ను లారీ ఏ పి 37 టి వి 9549) ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం వరంగల్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడు నెల్లికుదురు మండలం నైనాల గ్రామానికి చెందినవాడు.

## చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే శిక్ష తప్పదు

### ఎస్ఐ అచ్చ కమలాకర్



గోవిందరావుపేట, జూన్ 29 (మేజర్ న్యూస్ సూర్య) : చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే చట్టపరంగా శిక్ష తప్పదనిపసర ఎస్సై అచ్చ కమలాకర్ హెచ్చరించారు. శనివారం పసర ఎస్సై తమ సిబ్బందితో కలిసి పసర పరిధి లోని దేవునిగుట్ట గుత్తికోయ గూడెంను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై అక్కడి వారితో మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించకుడదని, ఎవరైనా కొత్త వ్యక్తులు తమ గ్రామంకు వస్తే తమకు సమాచారం అందించాలని తెలియచేసారు. చట్ట వ్యతిరేక మైన కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతే కాకుండా అక్కడి ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న వానాకాలం వరదలు సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలపై ఈ సందర్భంగా అవగాహన కల్పించటం జరిగింది.

# కొత్తగా ఇల్లు కట్టాలంటే పర్మిషన్ల కొరకు నెలల తరబడి ఎదురు చూడాలా !

### గ్రామ పంచాయతీల ఆదాయానికి గండి

### పర్మిషన్ల కోసం అడిగితే పట్టించుకోని అధికారులు!



భీమదేవరపల్లి జూన్ 29 మేజర్ న్యూస్ : భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ కొత్తపల్లి విశ్వనాథ కాలనీ కొప్పూర్ ముత్తారం మొదలగు గ్రామాలలో గతంలో గ్రామ పంచాయతీలకు ఇంటి నిర్మాణం కోసం పర్మిషన్లు తీసుకునే వెసులుబాటు ఉండేది చిన్న చిన్న గ్రామాలకు కుడా పరిధిలో చేర్చడంతో ఇంటి పర్మిషన్ల కోసం ఎక్కువ డబ్బులు వెచ్చించాల్సి వస్తుంది డబ్బులు పోతే పోయాయి అని అనుకుంటే అధికారుల చుట్టూ తిరగలేక నెలలు గడుస్తున్న పర్మిషన్లు రాక ఇబ్బందులకు గురవుతున్నారు.ఆర్ ఐ ల చుట్టూ పంచాయతీ రాజ్ ఏఈ చుట్టూ తిరగలేక ఇబ్బందులు పడుతున్నారు అప్లికేషన్ పెట్టుకుని నెల 15 రోజులైనా పట్టించుకునే నాధుడే లేడని వాపోతున్నారు అధికారులను నిలదీస్తే కలెక్టర్లకు మాకు ఇచ్చిన ఈ పని భారాన్ని తగ్గించమని కోరామని త్వరలోనే మాకు ఈ బాధలు పోతాయని అధికారులు పేర్కొంటున్నారు మరి ఎవరి చుట్టూ తిరిగితే ఈ పనులవుతాయి వెంటనే ప్రభుత్వం వీరికి సరియైన దిశ నిర్దేశం చేయాలని తిరిగి గ్రామ పంచాయతీలకు అధికారం ఇవ్వాలని కోరుతున్నారు. ఇంటి నిర్మాణం కోసం లక్షల రూపాయల వరకు కూడా పరిధిలో చెల్లిస్తే గ్రామ పంచాయతీలకు కేవలం 5000 రూపాయలు మాత్రమే చెందుతున్నాయని తెలుస్తుంది గతంలో పర్మిషన్లపై వచ్చే ఆదాయాన్ని గ్రామ అభివృద్ధిలో ఖర్చు చేసేవాళ్లు ఇప్పుడు కూడా పరిధిలోకి వెళ్లడంతో ఆ డబ్బులు కుడా తిరిగి గ్రామ పంచాయతీల కు ఎటువంటి అభివృద్ధి పనులకు వారు వెచ్చించడం లేదు అనవసరంగా గ్రామ పంచాయతీల అభివృద్ధిని అడ్డుకున్నట్లు తెలుస్తుంది.లోకల్ గా ఉండే అటువంటి ఇంటి నిర్మాణం కోసం కేవలం సర్పంచ్ లేదా కార్యదర్శి ద్వారా త్వరితగతిన పర్మిషన్లు వచ్చేవని తిరిగి గ్రామ పంచాయతీలకు అధికారాన్ని ఇవ్వాలని పలువురు బాధితులు పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని ఇంటి పర్మిషన్ల విషయంలో బాధితులకు తగు న్యాయం చేయాలని డిమాండ్లు వస్తున్నాయి.

# రైతుభరోసా పథకంపై అత్యవసర సర్వసభ్య సమావేశం



### 5 నుండి 10 ఎకరాలు లోపు రైతులకు మాత్రమే రైతు భరోసా,రైతు బందు కల్పించాలి

వెంకటాపురం నూగూరు జూన్ 29 సూర్య మేజర్ న్యూస్ : రైతుబంధు నగదును రెట్టింపు చేయాలని కౌలు రైతులకు కూడా రైతు భరోసా పథకం వర్తింపజేయాలని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని రైతు సంఘం నాయకులు చిట్టెం ఆదినారాయణ అన్నారు ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని, ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో రైతుభరోసా పథకంపై అత్యవసర సర్వసభ్య సమావేశానికి ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు చిడెం మోహన్ రావు అధ్యక్షత శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో మండల లోని వివిధ ప్రాంతాల నుండి రైతులు రైతు భరోసా పథకం పై అభిప్రాయ సేకరణలో వారి, సలహాలను అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రైతులు యొక్క అభిప్రాయ సేకరణ ను సొసైటీ సిబ్బంది మినిట్స్ లో నమోదు చేశారు. ఐదు నుండి పది ఎకరాల లోపు రైతులకు మాత్రమే రైతు భరోసా, రైతుబంధు కార్యక్రమాన్ని అమలు చేయాలని, భూస్వాములుకు, ఎక్కువ విస్తీర్ణం కలిగిన వారికి రైతుబంధు రైతు భరోసాను నిలిపివేయాలని మెజారిటీ రైతులు సమావేశంలో అభి ప్రాయం వ్యక్తం చేశారు. రైతుబంధు నగదును రెట్టింపు చేయాలని కౌలు రైతులకు కూడా రైతు భరోసా పథకం వర్తింపజేయాలని, సన్నా చిన్న కారు రైతు సుద్దపల్లి సత్యనారాయణ పటేల్ తమ అభిప్రాయాలను తెలియజేశారు సమావేశంలో రైతులు అధిక సంఖ్యలోహాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట రుణాల మాఫీ రెండు లక్షల రూపాయలు మాఫీ చేస్తామని ప్రకటించడం పట్ల సమావేశం లో రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రైతుబంధు రైతు భరోసాను ప్రస్తుతం ఇస్తున్న సహాయం కంటే రెట్టింపు చేయాలని సమావేశంలో, రైతులు అధిక సంఖ్యలో అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా వ్యవసాయ శాఖ జిల్లా అధికా వి . విజయచంద్ర, డిసిఓ కార్యాలయం నుండి అదికారి చంద్రశేఖర్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్యాం కుమార్, సొసైటీ ముఖ్య కార్యనిర్వహ అధికారి ఆర్. వి .వి. సత్యనారాయణ, తోట పూర్ణ, సుధారాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు



# ముల్కనూర్ మహిళా డైరీ కి ఇంటర్నేషనల్ డైరీ ఫెడరేషన్ అవార్డు



భీమదేవరపల్లి జూన్ 29 మేజర్ న్యూస్ : కొచ్చిలో జరిగిన ఐడిఎఫ్ 3 రోజుల కాన్ఫరెన్స్ (ఇంటర్నేషనల్ డెయిరీ ఫెడరేషన్)లో గ్రామీణ మహిళల తో ములుకనూరు మహిళా సహకార డేయిరీ విధానాలు, పనితీరు, విజయాల కు గాను అవార్డు అందించ బడింది. ఆసియా, పసిఫిక్ దేశాల డెయిరీలు సంబంధించిన వారు పాల్గొన్నారు. డెయిరీ టెక్నాలజీస్, వెటర్నరీ సైడ్ డెవలప్మెంట్, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ మరియు డెయిరీలో మహిళల భాగస్వామ్యంపై వారు చర్చించారు. ఎన్డిడిబి (్ౖరబౖఆ) , ఐడిఎఫ్( ఐౖడఊ )ఈ సదస్సుకు ఆతిథ్యం ఇచ్చింది. డెయిరీ ప్రెసిడెంట్ బుర్ర ధన శ్రీ జనరల్ మేనేజర్ మార్పటి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.జరిగిన సదస్సులో స్పీకర్ గా డేయిరీ ప్రెసిడెంట్ వ్యవహారించారు, ప్రెసెంటేషన్ ద్వారా జనరల్ మేనేజర్ వివరించారు.

# మందుబాబులకు అడ్డాగా మారిన ప్రభుత్వ పాఠశాల..!

**చీకటి పడితే మందుబాబుల మకాం ప్రభుత్వ పాఠశాలే..!!**

**చిత్తుగా తాగేసి చిందులు వేస్తున్నా, మందుబాబులు**

**లోపం ప్రభుత్వ నిదా..? లేక అధికారులదా...!?**

**భయాందోళనలో విద్యార్థినీ విద్యార్థులు**

**సభ్య సమాజం తలదించుకునే విధంగా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న యువత**

**ఆందోళనలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు**

బయ్యారం జూన్ 29 మేజర్ న్యూస్ (సూర్య): విద్యా సంవత్సరం ఆరంభం అయింది. అయితే ఈ సర్కార్య స్కూల్లో సవా లక్ష సమస్యలకు వేదికగా నిలిచాయి, పాలకులు పట్టించుకోరు, అధికారులు కనికరించరు.సరైన మౌలిక వసతులు ఉండవు, పాఠశాలలో తిష్ట వేసిన సమస్యలుతో విద్యార్థులు ఉపాధ్యాయులు సతమతమవుతున్నారు. ఇదిలా ఉంటే మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం పరిధిలోని గంధంపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిత్యం ఎంతో భక్తిశ్రద్ధలతో విద్యాభ్యాసం జరుగుతుంటే కొంతమంది మందుబాబులు పాఠశాలను అడ్డాగా చేసుకొని, చిత్తుగా తాగేసి పాఠశాల ఆవరణను మొత్తం అపరిశుభ్రం చేస్తున్నారు. ప్రతిరోజు రాత్రి వేళల్లో మందుబాబులు పాఠశాలకు వచ్చి మద్యం సేవించి సీసాలు, చెత్తను అక్కడికి అక్కడే విడిచిపెట్టి వెళ్లిపోతున్నారు. దీంతో పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకోవడానికి వచ్చిన విద్యార్థులకు ఉదయమే ఇలాంటివి వారికి ప్రత్యక్షం అవడంతో విద్యార్థులంతా ఒక్కసారిగా నిర్గంత పోయారు.విద్యార్థులు ప్రతిరోజు క్రీడలు ఆడుకునేందుకు నెలువైన పాఠశాల మైదానంలో ఉన్న తాగి పడేసిన ఖాళీ సీసాలు, సిగిరెట్ ముక్కలు, అంబర్,గుట్కాకవర్లు ప్రత్యక్షం అవడంతో భయాందోళనకు గురై ఆటలాడుకోవడానికి తీవ్ర అవస్థలు పడుతున్నారు. తాగి పడేసిన మద్యం సీసాలను అక్కడే ముక్కలు ముక్కలుగా,పగులగొట్టి వేస్తుండటంతో పాఠశాలకి వస్తున్న విద్యార్థులు చదువుల తల్లి పాఠశాల పరిస్థితిని చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థుల బంగారు






భవిష్యత్తుకు నిలయమైన పాఠశాల అనే కనీస స్పృహ లేకుండా, పాఠశాలలో చిత్తుగా తాగుతూ, సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరిస్తున్నారు , కొందరి మందుబాబులకు పదే పదే ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాటుపడొద్దని చెప్పిన వారి హీనబుద్ధి, మాత్రం మారడం లేదు..ఇదే విషయం తెలుసుకున్న, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, మందుబాబుల వికృత చేష్టలు చూస్తుంటే తమ పిల్లల భవితవ్యం, ఏమైపోతుందనే అభద్రతాభావం వారిలో మెండుకుంది,ఇలాంటి వారి వల్ల బుద్ధిగా చదువుకునే విద్యార్థిని విద్యార్థులు కూడా చెడు వ్యసనాలకు అలవాటు అయ్యే ప్రమాదం ఉందని తమ పిల్లలను ఇలాంటి ప్రతికూల పరిస్థితులు ఉన్న పాఠశాలలకు పంపాలా లేదా అనే సందిగ్ధఅవస్థలో పడ్డారు. అంతగా తాగాలనుకుంటే మందు బాధితుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైన్ షాపులలో తాగాలి లేదా,మద్యం దుకాణాలకు అనుబంధంగా మద్యం సేవించేందుకు ఏర్పాటుచేసిన షెడ్లలో తాగాలి తప్ప దేవాలయం లాంటి పాఠశాలలో ఇలాంటివి ఎందుకు చేస్తున్నారని వారు మండిపడ్డారు. గతంలో మందుబాబులకు ప్రత్యేకంగా షెడ్లు ఉండేవి. మందుబాబులు దుకాణాల్లో మందు బాటిళ్లు బీర్లు కొనుగోలు,చేసుకుని పక్కన ఉన్న షెడ్లలో మద్యం సేవించేవారు. ప్రస్తుతం దుకాణాల్లో మద్యం సేవించేందుకు ఎటువంటి సదుపాయం లేదు. దీంతో సాయంత్రమైతే చాలు మండల కేంద్రానికి చెందిన మందుబాబులు మద్యం కొనుగోలు చేసుకుని ప్రభుత్వ పాఠశాల వద్దకు వస్తూ,మద్యం సేవించి సీసాలు, కంపుగొట్టే ప్లాస్టిక్ కవర్ల వ్యర్థాలను పాఠశాల ఆవరణంలోనే వదిలేసి వెళ్లిపోతున్నారు. కొంత మంది ఆకతాయిలు సీసాలను పగులగొట్టేస్తున్నారు. మరికొంత మంది మద్యం మత్తులో మందుబాబులు పాఠశాల గదులలోని కిటికీలను తలుపులను పలగొడుతూ తీవ్ర నష్టం కలిగిస్తున్నారు. నిత్యం ఇదే తంతుగా కొనసాగిస్తూ పాఠశాలలో మద్యం సేవిస్తున్న మందు బాబులా ఆట కట్టించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మందుబాబులను నియంత్రించేందుకు పోలీసులు గట్టి నిఘా వేసి పాఠశాలలో మద్యం సేవిస్తున్న మందుబాబులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



## ఘనంగా జాతీయ గణాంకాల దినోత్సవం వేడుకలు



మహబూబాబాద్, రూరల్, జూన్ 29,మేజర్ న్యూస్ (సూర్య): ప్రొపెసర్ ప్రశాంత చంద్ర మహాలోనోబిస్ గారి జయంతి సందర్భంగా జాతీయ గణాంక దినోత్సవం వేడుకలను ముఖ్య ప్రణాళికాదికారి పి సుబ్బారావు మరియు సిబ్బంది కలెక్టర్ కార్యాలయం లో నిర్వ హించినారు.ఇట్టి కార్యక్రమము లో జిల్లా రిటైర్డ్ ముఖ్య ప్రణాళికాదికారి వెంకట్ నారాయణ ముఖ్య అథితి గ పాల్గొని గణాంకాల ప్రాముఖ్యతను, గణాంక పితామహుడైన ప్రొపెసర్ ప్రశాంత చంద్ర మహాలోనోబిస్ గణాంకాలను చేసిన సేవలను, 2వ పంచవర్ష ప్రణాళికలలో వారి ముఖ్య పాత్రను వివరించారు ఈ సందర్భంగా ముఖ్యప్రణాళిక ఆధికారి కార్యాలయం వారు తయారు చేసిన 'జిల్లా గణాంక దర్శిని 2023' అనె బుక్ ను ఆవిష్కరించారు.జిల్లా గణాంక దర్శిని 2023 అనె పుస్తకంలో మహబూబాబాద్ జిల్లాకు సంబందించిన పూర్తి సమాచారము అనగా జిల్లా లోని వివిధ విభాగల కార్యాలయాల నుండి సేకరించిన పూర్తి సమాచారము ఉన్నదని మరియు ఇది అధికారులకు, విధ్యార్తులకు, పరిశోధకులకు మరియు జిల్లా అభివృద్ధి కొరకు ప్రణాళికలు తయారు చేయువారికీ ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ముఖ్య ప్రణాళిక ఆధికారి పి సుబ్బారావు స్టాటిస్టికల్ ఆఫీసర్ విజయలక్ష్మి డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్స్, మహబూబాబాద్ మండల గణాంక అధికారి భాగ్యశ్రీ మరియు వివిధ మండల గణాంక అధికారులు పాల్గొన్నారు

# ఉద్యమ వీరుడికి ఘనంగా శ్రద్ధాంజలి

**కుసుమ జగదీష్ ఆశయాలను కొనసాగిద్దాం**

**ఘనంగా జగదీష్ వర్ధంతి వేడుకలు**

గోవిందరావుపేట, జూన్ 29 (మేజర్ న్యూస్ సూర్య) : ఉద్యమ పందాలో అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ సాధనలో శక్తివంచన లేకుండా కృషి చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ రిజిస్ట్రేషన్ కుసుమ జగదీష్ ఆశయాలను కొనసాగించాలని బిఆర్ఎస్ నేతలు అన్నారు. శనివారం జిల్లా పరిషత్ చైర్మన్గా ఉంటూ గుండెపోటుతో మరణించిన కుసుమ జగదీష్ ప్రథమ వర్ధంతిని చల్వాయి గ్రామంలో బిఆర్ఎస్ చల్వాయి గ్రామ అధ్యక్షులు నామ్ పూర్ణచందర్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు లకావత్ నరసింగ నాయక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మా మాట్లాడుతూ కుసుమ జగదీష్ అన్న 2001 నుండి తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న వ్యక్తి , స్నేహశీలి, మృదు స్వభావి , ఆయన ఆశయాలను మనం కొనసాగిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి



భూరెడ్డి మధు, నాయకులు సత్తు భద్రయ్య, చుక్క గట్టయ్య, ఊట్ల మోహన్,



అజ్మీరా సురేష్,బైకని ఓదెలు, గ్రామ ఉపాధ్యక్షులు కొండా రమేష్, కొంపల్లి కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు, దర్శనాల సంజీవ, పల్లపు కుమార్, బొడిగ రఘు, అమరావతి బుచ్చయ్య, గోదా కనకయ్య, రవి, కుమ్మరి వెంకన్న, శ్యామ్, మోష, మల్లేష్, గజ్జెల రంజిత్, ముద్దాపురం సమ్మయ, డబ్బా రాజు తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి ఆలయ అభివృద్ధికి 30 కోట్లు



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 29, మేజర్ న్యూస్: 30 కోట్లతో భద్రకాళి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని దేవాదాయ, ధర్మాదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంత రావు తెలిపారు. శనివారం వరంగల్ భద్రకాళి దేవాలయాన్ని కమిషనర్ హనుమంత రావు సందర్శించి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన కమిషనర్ హనుమంత రావుకు ఆలయ ఈఓ శేషు భారతి, అర్చకులు పూర్ణ కుంభంతో కమిషనర్‌కు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు వేదమంత్రో త్స్రారాణాల మధ్య ఆశీర్వచనలు చేసి అమ్మ వారి ప్రసాదం అందచేశారు. అనంతరం దేవాలయం అభివృద్ధిపై కమిషనర్ ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషుతో చర్చించారు. ఆలయ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను పరిశీలించారు. అనంతరం కమిషనర్ హనుమంత రావు మాట్లాడుతూ 30 కోట్ల నిధులతో భద్రకాళి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు.ఇందుకు సంబంధించిన మాస్టర్ ప్లాన్ ప్రకారం పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఎల్లవేళల సహాయ సహకారాలు అందించేందుకు సిద్దంగా ఉన్నామని చెప్పారు. అనంతరం ఆలయం పక్కన భూమిని పరిశీలించారు. కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ రిజినల్ జాయింట్ డైరెక్టర్ జగన్, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్, రీజినల్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ జే. రాములు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ కిరణ్మయి , దేవాలయ శాఖ డిప్యూటి డైరెక్టర్ శ్రీకాంత్ రావు, సహాయ కమిషనర్ రామాల సునీత, మేడారం ఈఓ రాజేంద్రం, సంజీవ రెడ్డి, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### విద్య, వైద్యం విద్యుత్ అందుబాటులో ఉంటే

# విశ్వనగరంగా అభివృద్ధి



### వరంగల్‌లో మెడికవర్ హాస్పిటల్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉంది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హనుమకొండ , జూన్ 29, మేజర్ న్యూస్: విద్య, వైద్యం, విద్యుత్ అందుబాటులో ఉంటే విశ్వనగరంగా అభివృద్ధి సాధ్యమ మతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం వరంగల్ మెడికర్ హాస్పిటల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపి, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వైద్య రంగాన్ని విస్తరించాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా ఇక్కడ మెడికవర్ హాస్పిటల్‌ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఫార్మా రంగం ఎప్పుడు చర్చకు వచ్చినా అందులో హైదరాబాద్‌కు స్థానం ఉంటుందని ఇందుకు కారణం ఇందిరాగాంధీ దూర దృష్టి , రాజీవ్ గాంధీ చొరవతో తెలంగాణ లో ఐటీ రంగం రాణించినట్లు తెలిపారు. తెలంగాణ ను మెడికల్ టూరిజం హబ్‌గా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఫార్మా అభివృద్ధికి ఫార్మా విలేజెస్‌ను ఏర్పాటు చే యాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకుందన్నారు. శంషాబాద్ లో వెయ్యి ఎకరాల్లో మెడికల్ టూరిజం హబ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం




మోచిస్తుందని చెప్పారు. అన్ని రకాల వైద్య సేవలు అందించేలా మెడికల్ టూరిజం హబ్ ఉండాలన్నారు. ఆసుపత్రికి ఎంత మంది వచ్చా రని కాదు ఎంత మంది నవ్వుతూ ఆసుపత్రి నుంచి బయటకు వెళ్లార నేది ముఖ్యమన్నారు. వైద్యం అందించడం ఒక సామాజిక బాధ్యత అన్నారు. మెడికవర్ హాస్పటిల్స్ ఇండియా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి అనిల్ కృష్ణ, మెడికవర్ హాస్పిటల్స్ ఇండియా ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డాక్టర్ ఏ . శరత్ రెడ్డి , పి. హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





# నిర్మాణ పనులలో వేగం పెంచాలి

### రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క

### మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనుల పరిశీలన

### నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలి

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 29 (మేజర్ న్యూస్): ములుగు జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల సమీకృత కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనులలో వేగం పెంచాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తో కలిసి నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిర్మాణ పనులలో వేగం పెంచాలని అవసరమైతే అదనపు వర్కర్స్ తో పనులు చేయించాలని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నిర్మాణ పనులు డిసెంబర్ మాసంలోపు పూర్తి చేసి అధికారులకు అందించాలని, నూతన కలెక్టరేట్ వచ్చే రహదారి కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నూతనంగా మెడికల్ కళాశాల లో ఎన్ని కోర్స్ లు అందుబాటులో ఉంటాయి, ఎంత మంది విద్యార్థులు వచ్చే అవకాశం ఉంది, వారికి అందించే సదుపాయాలు ఎలా ఉంటాయి అనే తదితర అంశాలను వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, వైద్య కళాశాల



ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ లాల్, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్ ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో గోవిందరావు సేవలు మరువలేనివి



## చెన్నారావుపేట ఎంపీపీ బాదావత్ విజేందర్

## ఘనంగా ఎంపీడీవో గోవిందరావు

## పదవీ విరమణ సన్మాన మహోత్సవం

చెన్నారావుపేట జూన్ 29 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట ఎంపీడీవో బండి గోవిందరావు సేవలు మరువలేనివని చెన్నారావుపేట ఎంపీపీ బాదావత్ విజేందర్, జడ్పిటిసి బానోతు పత్తి నాయక్, సూర్యపేట జిల్లా డిఆర్డిఓ, డిఆర్డిఏ మధుసూదన్ రాజు, సూర్యపేట జిల్లా జడ్పీ సీఈవో అప్పారావు, ఖమ్మం జిల్లా డిఆర్డిఏ ఫైనాన్స్ డిపిఎం శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ జిల్లా పరిషత్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పవన్ కుమార్, జిల్లా పరిషత్ సూపరిండెంట్ ఉదయ్ భాస్కర్ లు అన్నారు. శనివారం చెన్నారావుపేట ఎంపీడీవోగా పనిచేస్తున్న బండి గోవిందరావు పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. పంచాయతీరాజ్ శాఖలో గత 35 సంవత్సరాలుగా వివిధ హోదాలలో గోవిందరావు అనేక సేవలు అందించారన్నారు. అలాగే ఆయన అందించిన సేవలు మరువలేనివన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు పనిచేసే చోట ఉత్తమ సేవలు అందిస్తే ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని తెలిపారు. అనంతరం ఎంపీడీవో గోవిందరావు-నిర్మల దంపతులను పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఫణి కుమార్, మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, ఎంపీడీవోలు, రిటైర్డ్ ఎంపీడివోలు చలపతి, రామారావు, వివేక్ రాం, రవీందర్, భారతి, కృష్ణవేణి, నవాబ్ పాషా, ఎంఈఓ రత్నమాల, ఏపీవో అరుణ, ఏపిఎం ఈశ్వర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



వైద్యాధికారిని సరోజ, మండల పరిషత్ సూపరిండెంట్ దయాకర్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ సమ్మయ్య, టైపిస్టు రజిత, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి, చెన్నారావుపేట జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాపమ్మ, ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ సతీష్, మండల వ్యవసాయ అధికారి శశి కాంత్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ గఫార్, డాక్టర్ బానోతు హరిశంకర్, శశిధర్, ఉపాధి హామీ ఈసి కిషోర్ కుమార్, సీఆర్పీలు సంపత్, బాలు, స్వామి, శిల్ప, హేమలత పలు గ్రామాల ఎంపిటిసిలు, మండల పరిషత్ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, ఇందిరా క్రాంతి పథం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ

## పదవి విరమణ సన్మానం



పర్వతగిరి (జూన్ 29) సూర్య న్యూస్; పర్వతగిరి మండలం లోని బూరుగుమల్ల పంచాయతి సీనియర్ కార్యదర్శి సత్యనారాయణ పదవీ విరమణ కార్యక్రమాన్ని పర్వతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమం లో జిల్లా కోఆప్టే డ్ సభ్యులు మహ్మద్ సర్వర్. వ్యాఖ్యానం చేశారు ఎంపిపి కమల అధ్యక్షత వహించగా ఎంపిడిఓ శంకర్ నాయక్, యంపివో శ్రీనివాస్,ఎంపిటిసిలు మాడుగుల రాజు,బొట్ల మహేంద్ర,మాజీ సర్పంచులు రమేష్ నాయక్, తౌటి దేవేందర్,కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్ లు ఇతర అధికారులు పాల్గొన్నారు. పదవీ విరమణ పొందుతున్న సత్యనారాయణ దంపతులను పూల మాలలు శాలువాలతో అందరూ ముంచెత్తారు.

## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ



కమలాపూర్ జూన్ 29 మేజర్ న్యూస్: హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని పలు పాఠశాలలను మండల విద్యాధికారి రామ్ కిషన్ రాజ్ శనివారం సందర్శించారు. మండలంలోని శంభునిపల్లి ప్రాథమిక పాఠశాల, యుపిఎస్ కానిపర్తి, యుపిఎస్ దేశరాజు పల్లి, ఉప్పల్ జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్, బాలికల పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజన పని తీరును పర్యవేక్షించారు. పాఠశాలలోని విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. చదువు పట్ల విద్యార్థుల శక్తి సామర్థ్యాలను స్వయంగా ఆయనే పరీక్షించారు. అనంతరం పాఠశాలల్లోని రికార్డులను తనిఖీ చేశారు. తల్లిదండ్రులు వారి పిల్లలని ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన ఉంటుందని అన్నారు.



## అధికారులపై

## సీఎం రేవంత్ రెడ్డి గరం గరం

**నిబంధనలకు విరుద్ధంగా అంచనా వ్యయం పెంచడం ఏమిటని ప్రశ్నించిన సీఎం**

**నిర్మాణ వ్యయం పై పూర్తి స్థాయి ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించిన సీఎం**

**నిర్దేశిత గడువులోగా హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేయాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ జిల్లా, జూన్ 29, అధికారుల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు, అధికారులతో కలిసి వరంగల్ లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిని సందర్శించి పనులను పరిశీలించారు. అధికారులు వరంగల్ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి నిర్మాణం విషయంలో ఇష్టారీతిన అంచనా వ్యయం పెంచడం పై గరం గరం అయ్యారు. ఎలాంటి అప్రూవ్ లేకుండా 1100 కోట్లున్న అంచనా వ్యయాన్ని 1726 కోట్లకు ఎలా పెంచారని , కేవలం మౌళిక ఆదేశాలతో 626 కోట్ల వ్యయం ఎలా పెంచుతారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. నిర్మాణ వ్యయంపై పూర్తి స్తాయి ఫోరెన్సిక్ అడిట్ నిర్వహించాలని ఆదేశించారు. ఆసుప్రతి నిర్మాణం విషయంలో ఇష్టారీతిన అంచనా వ్యయం పెంచడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



## తహశీల్దార్‌కు

## రెవెన్యూ సిబ్బంది వినతి

స్టేషన్ ఘనపూర్, జూన్ 29,మేజర్ న్యూస్(సూర్య): మహ బూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండల గిర్దావర్ వెంకట్ రెడ్డి పై జడ్చర్ల శాషన సభ్యులు అనిరుధ్ రెడ్డి అకారణంగా తహశీల్దారు కార్యలయంలో చొరబడి ఆర్ఐ ని దుర్భాషలాడి సస్పెండ్ చేయించడం జరిగింది.అందుకు నిరస నగా శనివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల తహసీ ల్దార్ కార్యాలయ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరస నవ్యక్తంచేశారు. అనంతరం తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ తరపున తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గిర్దావార్ వెంకట్ రెడ్డిపై సస్పె న్షన్ ఎత్తివేసి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ అర్జున్,రవీందర్,సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ,జూనియర్ అసిస్టెంట్ దేవేందర్ ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



గూడూరు జూన్ 29 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని గాజుల గట్టు గ్రామ పంచాయతీ లో వైస్ ఎంపీపీ ఆరే వీరన్న తండ్రి కోమరయ్య ఇటివల మరణించగా మహబూబాబాద్ నియోజకవర్గ బరాస మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆరే వీరన్న ఇంటికి వెల్లి వారి నీ పరామర్శించి మృతుని చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు, ఈకార్యక్రమానికి మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ గుండెగ ఎంపీటీసీ బోడ కీషన్ నాయక్ సీనియర్ నాయకులు కటార్ సింగ్ మండల కో ఆప్షన్ నెంబర్ యండి రహిమ్ పాషా మండల నాయకులు ఎదునురి వెంకన్న వల్లెపు శ్రీనివాస్ చాగంటి భీముడు మల్లయ్య నాయిని ఐలయ్య దేవేందర్ బోడ వీరన్న వాకుడోత్ వెంకన్న మధ్య నాయక్ పాల్గొన్నారు

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



నెల్లికుదురుజూన్ 29మేజర్ న్యూస్(సూర్య): మండలంలోని హేమ్లతం డాశివారు బోడ్యా తండా కి చెందినబానోతుబాలు పురుగులమందు తాగి శనివారంమృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారంవారికి మూడు ఎకరాలవ్యవసాయ భూమిపెట్టుబడికి,బావి తీయడానికి తండా వాసుల వద్దసుమారు5 లక్షల వరకు అప్పు చేసినారని,గత రెండు సంవత్సరాలుగా పంటలు సరిగా పండక పోవడంతోఅప్పులు కట్టలేక 25గుంటల వ్యవసాయ భూమినిఅమ్మి కొంత మొత్తంలో అప్పు తీర్చినప్పటికీ,అప్పుల బాధతోవిసుగు చెందిమానసిక ఒత్తిడికి లోనైపురుగుల మందు తాగి ఆత్మహత్యచేసుకుంటున్నానని శుక్రవారం కుమారుడుబానోతు నవీన్ కి ఫోన్ చేసి చెప్పడంతోనవీన్ అందుబాటులో లేకకుటుంబ సభ్యులకు ఫోన్ చేసి చెప్పడంతోబాధితుడిని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించామని, చికిత్సపొందుతూ శనివారం ఉదయం మృతి చెందినట్లుకుమారుడు నవీన్ తెలిపారు.తన తండ్రి మృతి పట్లఎటువంటి అనుమానం లేదనిపంచనామా జరిపించి,అంత్యక్రియల నిమిత్తందేహాన్ని అప్పగించాలని నెల్లికుదురు ఎస్ఐక్రాంతి కిరణ్ కిఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## అంగన్వాడి టీచర్లకు శిక్షణ తరగతులు

కాటారం, జూన్ 29, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలంలోని దేవరంపల్లి అంగన్వాడి సెంటర్ లో టీచర్లకు నూతన విద్యా విధానంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ రాధిక, సి డి ఓ ఓ రాజు పాల్గొని మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. టీచర్లు పిల్లలకు సులభతరంగా బోధించడానికి ఆట, పాటలతో, కథలు , డే వైస్ ఆక్టివిటీస్ నేర్పించినట్లు తెలిపారు. పలు సూచనలు సలహాలు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 40 మంది ఏ డబ్ల్యు టి ఎస్ ట్రైనింగ్ తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం సూపర్వైజర్ మీ సరస్వతి, జే వీణ, భాగ్యలక్ష్మి అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

## కొల్లూరు నాగరాజు కుటుంబానికి బొంపెల్లి పరామర్శ



పర్వతగిరి (జూన్ 29) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన ఆదాబ్ హైదరాబాద్ విలేఖరి కొల్లూరి నాగరాజు కుమారుడు కొల్లూరి రేవంత్ కుమార్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో నిమ్స్ లో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాండా సానుభూతి తెలియపరచడం జరిగింది. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, పర్వతగిరి మండల సీనియర్ నాయకులు ఆడెపు కుమారస్వామి వంగాల రవీందర్ నోముల రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సాయిచంద్ ప్రథమ వర్ధంతి వేడుకలు

నెల్లికుదురుజూన్ 29 మేజర్ న్యూస్(సూర్య) తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థమాజీ చైర్మన్ సాయిచందు ప్రథమ వర్ధంతి వేడుకలనుశనివారం మండల కేంద్రంలోనిస్థానిక అంబేద్కర్ సెంటర్లో మాల మహానాడు అధ్యక్షులు కారం ప్రశాంత్ ఆధ్వర్యంలోప్రథమవర్ధంతి వేడుకలను నిర్వహించి, సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడురాష్ట్ర నాయకులు దాసరి ప్రకాష్,జిల్లా నాయకులు మాదరి ప్రశాంత్,బింగి సురేందర్, బహుజన నాయకులువంగాల ఈశ్వర్,తూల్లవివేక్,జిలకర శ్రీధర్,గార అనిల్,గార అమిన్,హెచ్ అశోక్,గారవరుణ్,వివిధ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడి ఆపరేషన్ ఖర్చుల కోసం ఆర్థిక సహాయం



గూడూరు జూన్ 29 మేజర్ న్యూస్ (సూర్య): నిరుపేద కుంటుబానికి అండగా నిలిచిన చక్రుతండా మాజీ సర్పంచ్ వివరాల్లోకెళితే మండలంలోని చక్రుతండా గ్రామానికి చెందిన బానోతు యాకూబ్ కుమారుడు దీక్షిత్ పుట్టినప్పటి నుంచి తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. నెల నెల బాలుడి వైద్యానికి ఖర్చులు రూ.30 నుంచి రూ.40 వేల వరకు ఖర్చు అవుతున్నాయి నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులు మోయలేని భారంగా మారింది ఇంతలోనే ఆ బాలుడికి మరో సమస్య ఎదురైంది. కడుపులో కణితి లాంటిది ఏర్పడడంతో వైద్యులు ఆపరేషన్ చేసి తొలగించారు దీంతో ఆ నిరుపేద కుటుంబం ఆర్థిక భారంతో ఇబ్బంది పడుతుండడాన్ని తెలుసుకొని ఆ కుటుంబాన్ని చూసి చలించి చక్ర తండా మాజీ సర్పంచ్ మంగా బాలాజీనాయక్ ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడిని శనివారం పరామర్శించి తక్షణమే వైద్య ఖర్చుల కోసం తన వంతు సాయంగా 10,000 వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు.

## నేడు శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారం

### ఆలయ చైర్మెన్‌గా నంద రమేష్ ?



గీసుగొండ జూన్ 29 మేజర్ న్యూస్ (సూర్య): 16డివిజన్ కీర్తినగర్ కాలనీ లోని శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఈ నెల 30వ తేదీన ఆదివారం సాయంత్రం నూతన ఆలయ కమిటీ ప్రమాణస్వీకరణ మహోత్సవం జరగనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్ ను కలిసి ఆహ్వానం అందచేశామని,కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

# ఘనంగా ఏకే విశ్వనాథరెడ్డి 38వ వర్ధంతి వేడుకలు

భీమదేవరపల్లి జూన్ 29 మేజర్ న్యూస్ : ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్, సంఘ ఆవరణలో సంఘ వ్యవస్థాక అధ్యక్షులు ఏ.కె. విశ్వనాథ రెడ్డి 38వ వర్ధంతి కార్యక్రమము శనివారం నాడు సంఘ అధ్యక్షులు ఎ.ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యములో నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమములో సంఘ సీనియర్ సభ్యులైన ఏనుగు వీరమల్లా రెడ్డి ఏనుగు వీరా రెడ్డి గ్రామం ముత్తారం పూల దండలు వేసి నివాళులు అర్పించినారు, ఆ తరువాత సంఘ అధ్యక్షులు ఎ. ప్రవీణ్ రెడ్డి ఏ.కె. విశ్వనాథ రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి వారి ఆత్మకు శాంతి చేకూరుట గూర్చి రెండు నిమిషములు మౌనం పాటించారు.ఈ కార్యక్రమములో సంఘ జనరల్ మేనేజర్ మార్పాటి రాంరెడ్డి, ఉపాధ్యక్షులు కడారి ఆదాం, కార్యవర్గ సభ్యులు కూన కనుకయ్య, మారుపాటి జయపాల్ రెడ్డి, కంకల భాగ్య, గజ్జి వీరయ్య, అంబాల రాములు, ఈర్ల మూగయ్య, బేల కనుకమ్మ, కంది రవిందర్ రెడ్డి, కర్రె మహేందర్, మండ శ్రీనివాస్, చెవ్వల్ల బుచ్చయ్య, గుగ్లోతు బాషు, బొల్లపెల్లి వీరన్న సభ్యులు ఉద్యోగులు పాల్గొన్నారు.





# ప్రజల నమ్మకాన్ని వమ్ము చెయ్యం



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ జిల్లా, జూన్ 29, : ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయబోమని, సుపరిపాలన అందించి తీరుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అధికారులు ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసము అహర్నిశలు కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు అధికారులు



**సుపరిపాలన అందించి తీరుతాం**

**అభివృద్ధికి, ప్రజాప్రతినిధులు అధికారులు**

**కలిసికట్టుగా పనిచేయాలి**

**అడిగిన అన్ని నిధులు ఇస్తాం**

**పనులు చేయించండి**

**వరంగల్‌ను హైదరాబాద్ సరసన నిలబెడుతాం**

**సమర్థత ఆధారంగానే**

**అధికారులకు పోస్టింగులు**

**రాజకీయ ప్రేరేపిత బదిలీలు ఉండవు**



సమన్వయంతో అభివృద్ధికి సహకరించాలని సూచించారు. శనివారం సాయంత్రం హన్మకొండ కలెక్టరేట్ సమావేశం లో వరంగల్ మహానగర



అభివృద్ధిపై సమీక్ష నిర్వహించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ వరంగల్ నగరాన్ని హైదరాబాద్ సరసన నిలబెడుతామని పేర్కొన్నారు. అడిగిన అన్ని నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని, ప్రజా ప్రతినిధులు అధికారులు కలిసి వరంగల్ ను అభివృద్ధి చేయాలని సూచించారు. వరంగల్ కు వారసత్వంగా గొప్ప పేరు ఉందని, ఆ పేరును నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. సమ్మక్క సారక్క, కాకతీయులు, తెలంగాణ ఉద్యమ చరిత్ర వరంగల్ కు ఉందని గుర్తు చేశారు. వరంగల్ ను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. హెల్త్ సిటీ ఏకో టూరిజం, వివిధ విభాగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రక్షిస్తున్నామని వెల్లడించారు. అధికారులు అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడి పని చేయాలని సూచించారు. సమర్థత ఆధారంగానే బదిలీలు నిర్వహిస్తామని వెల్లడించారు. రాజకీయ ప్రేరేపిత బదిలీలు ఉండబోవని స్పష్టం చేశారు. అధికారులు భయపడవలసిన అవసరం లేదని, ఎవరి పని వారు చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో త్వరలో సమావేశం నిర్వహించుకొని వరంగల్ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలను రూపొందించాలని పేర్కొన్నారు. తాను సమీక్ష ప్రాథమికంగానే నిర్వహించానని, 45 రోజులకు వచ్చి పూర్తిస్థాయిలో నిర్వహిస్తానని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే పాలన అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఎంపీ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# టెక్స్ టైల్ ప్రాంతాన్ని ప్రత్యేక జోన్‌గా అభివృద్ధి చేస్తాం

**భూములు ఇచ్చిన వారికి ఇందిరమ్మ**

**ఇళ్లు అందించేలా కృషి చేస్తా**

**ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి**

గీసుకొండ, జూన్ 29, మేజర్ న్యూస్ : టెక్స్ టైల్స్ పార్కు ప్రాంతాన్ని తాము ప్రత్యేక జోన్‌గా అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం సీఎం రేవంత్ రెడ్డి కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ను సందర్శించారు. వన మహోత్సవంలో భాగంగా మెగా టెక్స్ టైల్ పార్కులో మంత్రులు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి వన మహోత్సవం లోగోను ఆవిష్కరించారు. టెక్స్‌టైల్ పార్కు ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీద మొక్కను నాటి నీళ్లు పోశారు. అనంతరం కంపెనీ ప్రతినిధులతో, అధికారులు,ప్రజాప్ర తినిధులతో






సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం టెక్స్ టైల్ పార్కు కు సంబంధించి ఇప్పటి వరకు వచ్చిన కంపెనీలు , ఎంత మంది కి ఉపాధి లభిస్తుందనే వివరాలతో పాటు టెక్స్ టైల్ పార్క్ కు సంబంధించిన సమగ్ర వివరాలనుఅధికారులు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కంపెనీ ప్రతినిధులతో మాట్లాడారు. టెక్స్ టైల్ పార్కు కు భూములిచ్చిన వారికి తొలుత ఇళ్ల స్థలాలు మాత్రమే ఇస్తామని ప్రభుత్వం హామి ఇచ్చిందని , అయితే ప్లాట్లతో పాటు ఇందిరమ్మ ఇళ్ల ను నిర్మించే సాధ్యాసాధ్యాలపై పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. 1200కుపైగా ఇళ్లను నిర్మిస్తే గ్రామ పంచాయతీగా డిక్లేర్ చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. మెగా టెక్స్ టైల్ పార్కుకు సమీపంలో వరద నీటిని స్టోర్ చేసేలా పది ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో చెరువును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. టెక్స్‌టైల్ పార్కుకు సమీపంలో వచ్చే వరద నీటిని ఈ చెరువులోకి మళ్లించి వాటిని స్టోర్ చేయాలని సూచించారు.



ఈ చెరువును స్థానికంగా ఉండే ఇతర చెరువులతో లింక్ చేయడం ద్వారా వరద నీటికి పరిష్కారంతో పాటు టెక్స్ టైల్ పార్క్‌కు అవసరమైన నీటి లభ్యతను సాధించే అవకాశం ఉంటుందని సూచించారు. టెక్స్ టైల్స్ పార్కు ప్రాంతాన్ని ప్రత్యేక జోన్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. టెక్స్ టైల్ కోసం భూముల ఇచ్చిన వారికి ఇందిరమ్మ ఇళ్లు అందించేలా కృషి చేస్తామ న్నారు. టెక్స్‌టైల్ పార్కు సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. అనంతతరం టెక్స్ టైల్స్ పార్క్ కు సంబంధించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఫోటో ఎగ్జిబిషన్ ను సీఎం పరిశీలిం చారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు కో మటి రెడ్డి వెంకట్ రెడ్డి , దామోదర రాజనర్సింహ , కొండా సురేఖ, సీతక్క , చీఫ్ సెక్రటరి శాంతి కుమారి, డిజిపి రవి గుప్తా తో ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ఎంపి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# కొమ్మూరిని కల్సిన కళాశాల అధ్యాపకులు

జనగామ,జూన్ 29 మేజర్ న్యూస్ సూర్య: జనగాం నియోజకవర్గ పరిధిలోని చేర్యాల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినిల కోసం వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని కళాశాల అధ్యాపక బృందం మాజీ ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని కల్సి కోరారు.శనివారం చేర్యాల లోని ఆయన స్వగృహంలో ప్రతాప్ రెడ్డి ని కల్సిన అధ్యాపకులు ఈ మేరకు కళాశాలకు అవసరమైన సౌకర్యాల కోసం వినతిపత్రాన్ని అందించి శాలువతో ఘనంగా సన్మానించారు

## ఎంపీడీవో గోవిందరావుకు ఘన సన్మానం



చెన్నారావుపేట జూన్ 29 (సూర్య మేజర్ న్యూస్): ఉద్యోగ పదవి విరమణ పొందిన చెన్నారావుపేట ఎంపీడీఓ బండి గోవింద రావును డిటిఎఫ్ మండల శాఖ తరుపున శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన అందించిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల అధ్యక్షులు అంగోతు భద్రయ్య, ప్రధాన కార్యదర్శి యాకయ్య , మండల నోడల్ ఆఫీసర్ సరళ, సీనియర్ నాయకులు ఉమాశంకర్, కొమురయ్య, పాల్గొన్నారు.

## పియంజెజెబివై పథకం క్రింద రూ.2లక్షలు

### -మృతుని కుటుంబసభ్యులకు అందజేసిన బ్యాంకు అధికారులు



కురవి జూన్ 29, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలం కొత్తూరు(సి) గ్రామానికి చెందిన నాయిని శ్రీనివాస్ కురవి మండలకేంద్రంలోని ఏపిజివిబిలో ఖాతాదారుగా ఉన్నఆయన ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందారు. ప్రధానమంత్రి జీవనజ్యోతియోజన పథకం ద్వారా రూ.2లక్షలు బీమా నాయిని శ్రీనివాస్ కు మంజూరు కాగా ఏపిజివిబి కురవి బ్రాంచ్ మేనేజర్ లోకేష్ రూ.2లక్షల ను మృతుని సతీమణి నాయిని సంధ్యారాణికి శనివారం అందజేశారు.కార్యక్రమంలో కురవి బ్రాంచ్ పీల్ ఆఫీసర్ మహేష్, క్యాషియర్ జ్యోతి పాల్గొన్నారు.

# పంచాయితీ రాజ్ చట్టంపైన అవగాహన సదస్సు






వెంకటాపురం నూగూరు జూన్ 29 సూర్య మేజర్ న్యూస్: పంచాయతీ రాజ్ సంస్థలు గ్రామ స్థానిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయనినరసింహమూర్తి ఆయన అన్నారు వెంకటాపురం మండలం కేంద్రంలో ఎదిర పంచాయతీ పరిధిలో యాకన్నగూడెం గ్రామంలో పంచాయితీ రాజ్ చట్టం పైన అవగాహన సదస్సు కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యం లో ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసింహమూర్తి హాజరు అయినారు. నరసింహమూర్తి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందనిముఖ్యంగా ప్రాథమిక విద్య, ఆరోగ్యం, వ్యవసాయ అభివృద్ధి, మహిళలు మరియు పిల్లల అభివృద్ధి మరియు స్థానిక ప్రభుత్వంలో మహిళల భాగస్వామ్యం మొదలైనవి అని తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమానికి వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి హనుమంత్ వాజేడు మండల కోఆర్డినేటర్ కామేష్ యానిమేటర్స్ ఇందిరా ఉషారాణి పద్మ ప్రశాంత్ నరేష్ 50 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిబంధనలను గాలికి వదిలేసిన అధికారులు..!

## టీఎస్ యుటిఎఫ్ మరిపెడ మండల కమిటీ

మరిపెడ,జూన్ 29,మేజర్ న్యూస్(సూర్య):ఉపాధ్యాయుల బదిలీల నిమకాలలో అధికారులు నిబంధనలకు నీళ్లు వదిలారని టీఎస్ యుటిఎఫ్ మరిపెడ మండల కమిటీ ఆరోపించింది. శనివారం వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు .ఈ సందర్భంగా టీ ఎస్ యుటిఎఫ్ మరిపెడ మండల అధ్యక్ష కార్యదర్శులు జి గోవర్ధన్, సిహెచ్ ప్రభాకర్ రావు లు మాట్లాడుతూ ఎట్టకేలకు చుక్క తెగి పడ్డట్టు ట్రాన్స్ఫర్లు కొన్ని ఏండ్ల తరువాత ప్రమోషన్లు జరిగినట్లు తెలిపారు. అవి ఒక్క అడుగు ముందుకు, రెండు అడుగులు వెనుకకు పడ్డ చందాన, కోర్టుల కేసులతో అధికారుల నిర్లక్ష్యంతో ముందుబడ్డ ప్రమోషన్లు ట్రాన్స్ఫర్స్ ఈనెల 18న జరిగినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోస్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్లలో మహబూబాబాద్ జిల్లాలో దళిత మహిళలకు అన్యాయం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అడక్వసిని,రోస్టర్ పాయింట్ల ఆధారంగాచేసుకొని సీనియార్టీ లిస్టు ప్రకటించడం జరిగిందన్నారు. అందులో రిజర్వేషన్లకు అనుగుణంగా దళిత మహిళ ఉపాధ్యాయురాలకు దక్కవల సిన ప్రమోషన్లు దక్కకుండా దక్కకుండా పోయినాయని విమర్శించారు.దీంతో ఆ ఉపాధ్యాయురాల్లు ఎంతో మనోవేదనాకు గురవుతున్నారని వివరించారు.ఎస్సీ మహిళా స్థానంలో ప్రమోషన్ పొందవలసిన మహిళా ఉపాధ్యాయురాలు ఎనిమిది మందికి దక్కకుండా పోయింది. మహబూబాబాద్ డివో కార్యాలయంలో జరిగిన నిర్లక్ష్యం కారణంగా 8 మంది మహిళా ఉపాధ్యాయురాలు అన్యాయానికి గురయ్యారని, ఈ తప్పిదం గురించి సామాజిక స్పృహ కలిగిన సంఘాలు అధికారులకు విన్నవించిన ఇంతవరకు నష్టపోయిన సోదరీమణులకు న్యాయం జరగకపోవటంతో వారు ఎంతగానో మనోవేదన గురవుతున్నారని తెలిపారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి జరిగిన తప్పిదాన్ని సరి దిద్దుకుంటూ ప్రమోషన్ కోల్పోయిన ఎస్సీ మహిళా ఉపాధ్యాయులకు ప్రమోషన్ కల్పించాలని టిఎస్ యుటిఎఫ్ మరిపెడ మండల శాఖ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనియెడల పలు ప్రజా సంఘాలు సామాజిక సంఘాల ఆధ్వర్యంలో వారికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని వారు హెచ్చరించారు.

## రవీందర్ నిసన్మానించినషటిల్ ఫ్రెండ్స్ అసోసియేషన్

### విద్యార్థులకునోట్ బుక్కులు పెన్నుల పంపిణీ

నెల్లికుదురు జూన్ 28 మేజర్ న్యూస్(సూర్య): మండలంలోని మునిగలవీడుగ్రామ ఎంపిపిఎస్ పాఠశాలలోవిధులునిర్వహిస్తున్న బోయినరవీందర్ కి ఎల్ ఎఫ్ ఎల్ పదోన్నతి పొందడంతో తొర్రూర్ షటిల్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోశనివారం విద్యార్థులకు నోట్ బుక్కులు,పెన్నులుపంపిణిచేసి, రవీందర్ కు శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ పాఠశాలకు,విద్యార్థులకుమరిన్నిసేవలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,అసోసియేషన్ సభ్యులు మడిపెద్ది వెంకన్న, ఎస్కే దర్గాహుస్సేన్,కేదారి, సోమచారి,విజయ్, శివ,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.




## డప్పు కళాకారులకు దుస్తుల పంపిణీ



చెన్నారావుపేట జూన్ 29 (సూర్య మేజర్ న్యూస్): డప్పు కళాకారులకు చెన్నారావుపేట గ్రామానికి చెందిన కుండె సదాశివుడు దుస్తులను పంపిణీ చేశారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన కుండె సమ్మక్క-ఎర్ర మల్లయ్య తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం డప్పు కళాకారులకు 15 మందికి దుస్తులను అందించాడు. ఈ సందర్భంగా డప్పు కళాకారులు సదాశివుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ధరణి దరఖాస్తుల పరిష్కారానికి
# కట్టుదిట్టమైన చర్యలు

### సిసిఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

### పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్‌ఏ కమీషనర్



ములుగు, సూర్యప్రతినిధి జూన్ 29 (మేజర్ న్యూస్): జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిసిఎల్‌ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం సిసిఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్ పుస్తకం, డేటా కరెక్షన్, జిపిఏ, ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ/ నాలా, ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా పిపిబి, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్, అర్బన్ ల్యాండ్ మొదలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సీసీఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తరువాత సంబంధిత ధరణి దరఖాస్తులను ఆన్లైన్లో అప్డేట్ చేసి డిస్పోజ్ చేయాలని అన్నారు. ఆధార్ బయోమెట్రిక్ వేలి ముద్రే స్వీకరణ సంబంధించి ఎల్ 0 పరికరాల వినియోగ గడువు ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలకు ఎల్1 బయోమెట్రిక్ పరికరాలు పంపడం జరిగిందని, వీటిని సరిగ్గా రీప్లేస్ చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం వారం రోజుల్లో పూర్తి చేసి ఆన్లైన్ లో పెండింగ్ ధరణి దరఖాస్తులు డిస్పోజ్ చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డిఓ సత్య పాల్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## టెక్స్ టైల్ పార్క్ ఆవరణలో హెల్త్ క్యాంప్

గీసుగొండ జూన్ 29 మేజర్ న్యూస్ (సూర్య): కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కు సీఎం రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా పార్క్ ఆవరణలో మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు గీసుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అర్చన తెలిపారు.ఆయుష్ వైద్యాధికారి రేవతి, సి హెచ్ ఓ మధుసూదన్ రెడ్డి, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం



కురవి జూన్ 29, మేజర్ న్యూస్ (సూర్య): రాజోలు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జర్పుల లింగుబాబు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా బి.ఆర్.ఎస్.పార్టీ కురవి మండల అధ్యక్షుడు తోట.లాలయ్య మాట్లాడుతూ రాజోలు గ్రామ ప్రాథమిక పాఠశాలలో 11సంవత్సరాల పాటు ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వహించిన లింగుబాబు విధ్యార్థులను తీర్చిదిద్దిన తీరు ఎనలేనిదంటూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ షేక్ మస్తాన్,బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు ,రాజగొల్ల సత్యనారాయణ, గుంటక యాదగిరి, పాశం వెంకన్న ,ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది ఉపాధ్యాయులే

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



చిట్యాల, జూన్ 29 మేజర్ న్యూస్: విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే అవకాశం ఒక ఉపాధ్యాయుడికి ఉంటుందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం మండలంలోని భీష్మనగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు న్యాసాని మనోహర్ రావు ఉద్యోగ విరమణ కార్యక్రమానికి భూపాల పల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంకిత భావం, వృత్తి పట్ల గౌరవం కలిగిన ఆదర్శ ఉపాధ్యాయుడు మనోహర్ రావు అని, ఉద్యోగ విరమణ చెందడం విద్యార్థులకు, తీరని లోటు అన్నారు. ప్రతి ఉద్యోగి విరమణ తప్పదని శేష జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుకోవాలని సూచించారు. పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ మనోహర్ రావు 26 సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా ఉద్యోగ జీవితంలో అనేక మంది విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దుతూ ప్రాథమిక విద్యార్థులకు బంగారు బాటలు వేశారని చెప్పారు. పి ఆర్ టి యూ సంఘంలో చురుకైన కార్యకర్తగా క్రియాశీలకంగా పని చేశారని చెప్పారు. అనంతరం శాలువాలు మెమోంటులతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రేగురి సుభాకర్ రెడ్డి, కుసునపు కిరణ్ కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఊర్మిళా రెడ్డి, మొగుళ్ళపల్లి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు పింగిలి విజయపాల్ రెడ్డి, టేకుమట్ల జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్, ఉపాధ్యాయురాలు మంజుల, తదితరులుపాల్గొన్నారు.

# ప్రశాంత జీవితం గడపాలి

### గౌరవంగా పదవి విరమణ పొందడం అదృష్టం

### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే





భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 29 మేజర్ న్యూస్: పదవి విరమణ అనంతరం ప్రశాంత జీవితం గడపాలనిప్రజల కోసం అహర్నిశలు పనిచేసి గౌరవ ప్రదంగా పదవీ విరమణ పొందడం అదృష్టమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న ఎస్ఐ ,సిహెచ్ ఎస్ ఎస్ ఆర్ వి ప్రసాద్ పదవీ విరమణ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్ పి ఆయనను సత్కరించి, ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎక్కువ కాలం పనిచేసి సేవలు అందించడం అభినందనీయ అన్నారు. ఎన్నో త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు.ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. సుమారు 40 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఎస్.ఐ ప్రసాద్ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనకు తెలియజేయాలని ఎస్పి సూచించారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, చిట్యాల సిఐ మల్లేష్, రిజర్వు ఇన్స్పెక్టర్లు శ్రీకాంత్, రత్నం, పోలీస్ అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, ఏఎస్ఐ ప్రతాపరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సురేష్, రిటైర్డ్ ఎస్సు ప్రసాద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.